కూకట్‌పల్లి రైతుబజార్‌లో కూరగాయల ధరలు

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి (కేపీ హెచ్‌బీ కాలనీ) రైతుబజార్‌లో సోమ వారం కూరగాయల ధరలు (కేజీ – రూ పాయలు) కింది విధంగా ఉన్నాయి. టమాట 13, వంకాయ 18, బెండ కాయ 38, పచ్చిమిర్చి 40, బజ్జి మిర్చి 35, కాకరకాయ 32, బీరకాయ 35, క్యాబేజి 10, ఫ్రెంచ్ బీన్స్ 85, క్యారెట్ 28, కాలీఫ్లవర్ 23, దొండ 19, చిక్కుడు 65, గోరుచిక్కుడు 35, బీట్‌రూట్ 17, క్యాప్సికం 47, ఆలుగడ్డ 25, కీరా 18, దోసకాయ 18, సొరకాయ 12, పొట్ల కాయ 18, కందగడ్డ 65, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 18, మామిడికాయ(1) 15 నుంచి 20, అరటికాయ 8నుంచి 9, చామగడ్డ 35, ముళ్లంగి (1) 4 నుంచి 5, మొరంగడ్డ 26, గుమ్మడికాయ 25, నిమ్మకాయలు(12) 60 నుంచి 70, మునగకాయ(1) 5 నుంచి 6, పొప్పడి కాయ 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, కరివేపాకు 70గా ఉన్నాయి. ధరలు నేటి ఉదయం 9:30 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్టేట్ ఆఫీసర్ సుధాకర్ తెలిపారు.

వినతులు రికార్డుల్లో నమోదు చేయాలి

కూకట్‌పల్లి సర్కిల్ లో ఫిర్యాదులు స్వీకరిస్తున్న జోనల్ కమిషనర్, అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, మే 19: కూకట్‌పల్లి జోన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 17 ఫిర్యాదులు వచ్చినట్లు జోనల్ కమిషనర్ అపూర్వచౌహాన్ తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి 9, ఇంజినీరింగ్ విభాగానికి ఫిర్యాదులు 8 ఫిర్యాదులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటానని తెలిపారు. అలాగే మూసాపేట్ సర్కిల్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణికి 5 ఫిర్యాదులు వచ్చాయని... ఈ ఫిర్యాదులన్నీ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందినవని ఉప కమిషనర్ వంశీకృష్ణ తెలిపారు. కూకట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కి ఎలాంటి ఫిర్యాదులు రాలేదని సర్కిల్ ఉప కమిషనర్ గంగాధర్ తెలిపారు.

మియాపూర్ : ప్రజావాణిలో వచ్చిన వినతులను పక్కాగా ప్రతివారం రికార్డుల్లో నమోదు చేయాలని తీసుకున్న చర్యలను వివరించాలని డీసీ మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక విభాగం, ఇంజినీరింగ్ భాగాలకు సంబంధించి రెండు వినతులు వచ్చాయి. అనంతరం పలు శాఖల అధికారులతో కలిసి వినతులను స్వీకరించిన డీసీమాట్లాడుతూ.. క్షేత్రస్థాయి పరిశీలనను యుద్ధప్రాతిపతగిన చేపట్టి నివేదికను అందజేయాలని అధికారులను ఆదేశించారు ప్రజావాణి వినతులను ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు.

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో మాట్లాడుతున్న డీసీ మల్లారెడ్డి


ప్రజావాణిలో సమస్యలు తెలుసుకుంటున్న ఉప కమిషనర్ మోహన్ రెడ్డి

జంట సర్కిళ్లలో ప్రజావాణి

కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను డీసీలు నరసింహ, మల్లారెడ్డి స్వీకరించారు. జంట సర్కిళ్ల కార్యాలయంలో 22 సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పూజలు


ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ : జీడిమెట్ల డివిజన్‌లో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, విశ్వకర్మ కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సోమవారం వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ హాజరై పూజలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆత్మజ్ఞానం కోసం జీవించాలని చాటిన మహాయోగి వీరబ్రహ్మేంద్రస్వామి అని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, కాలే నాగేశ్, నరేందర్ రెడ్డి,సమ్మయ్య నేత, ఎల్లా గౌడ్, కాలే గణేశ్, నదీమ్ రాయ్, మోహన్ రెడ్డి, బాల మల్లేశ్, విజయ్ హరీశ్, సత్యనారాయణ యాదవ్, ఆలయ చైర్మన్ అన్నోజు భానురి కృష్ణమాచారి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో..

కేపీహెచ్‌బీ కాలనీ : కేపీహెచ్‌బీ కాలనీలోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో శ్రీమహాదేవ జీర్ణోద్ధరణ సహిత పార్వతిదేవి, అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకల్లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొన్నారు. పూజలు చేసి, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి

బాలానగర్ : ఓల్డ్ బోయిన్‌పల్లి సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. సోమవారం హిందూ శ్మశానవాటికలో రూ.45 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోట్లాది నిధులు కేటాయించి పనులు చేపట్టి ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అభివృద్ధి కుంటుపడింది

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే అభివృద్ధి కుంటుపడిందని కార్పొరేటర్ నరసింహ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై విజ్ఞప్తులు చేసినప్పటికీ నిధులు మంజూరు చేయడంలో తాత్సారం చేస్తుందని విమర్శించారు. కార్యక్రమంలో ఏఈ ఆశ, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, సీనియర్ నాయకులు జంగయ్య, గణేశ్‌చారి, రాజు యాదవ్, మధు యాదవ్, శ్రీధర్ యాదవ్, సుందర్, మల్లేశ్‌యాదవ్, సునంద పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి టౌన్‌షిప్‌లో పాదయాత్ర..

రాజరాజేశ్వరి టౌన్‌షిప్‌లో కార్పొరేటర్ పాదయాత్ర నిర్వహించారు. కాలనీవాసులతో కలిసి చర్చించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీ సమస్యలు తలెత్తుతున్నాయని, వీధిలైట్లు సక్రమంగా వెళ్లడం లేదని, శానిటేషన్ సమస్యలు తలెత్తుతున్నాయని కార్పొరేటర్ దృష్టికి తీసుకోవచ్చారు. జలమండలి, జీహెచ్ఎంసీ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ఇబ్బందులు పడాల్సి వస్తుందని కార్పొరేటర్ అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఈ ఆశ, జల మండలి ఏఈ తేజ, కాలనీవాసులు శ్రీనివాస్ చారి, హరి, ప్రవీణ్ యాదవ్, ప్రసాద్, ఆనంద్, సంతోష్, గణేశ్, రాజగోపాల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, భాగ్య పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమానికి కృషి

బాలానగర్ : అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు ఫతేనగర్ పండాల సతీశ్‌గౌడ్ అన్నారు. సోమవారం యోజన పరిధిలోని శివాలయం సమీపంలోని ఇండస్ట్రియల్ ఏరియాలో కురుమ కులస్తులకు చెందిన శ్మశానవాటికలో రూ.31 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో పనులు చేస్తున్నామని, ఇతర అన్ని శ్మశానవాటికల్లో పెండింగ్ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కంచి మహేందర్, కంచి స్వామి, కంచి చిట్టిబాబు, కంచి శివ, శ్రీనివాసరెడ్డి, రాధాకృష్ణ, బాపిరెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ నరసింహయాదవ్, అధికారులు

అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ ఫతేనగర్ సతీశ్ గౌడ్

వరద నీటి సమస్య పరిష్కరించాలి

బాలానగర్, మే 19 : బాలానగర్ డివిజన్ వినాయక నగర్‌లోని పంచవటి అపార్ట్‌మెంట్ వద్ద తరచూ తలెత్తుతున్న వరదనీటి సమస్య పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జీహెచ్ఎంసీ ఏఈతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. వరదనీటి సమస్య పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఏఈ ఆశకు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఏఈ కవిత, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాములు, స్థానిక నాయకుడు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తులసీనగర్ అధ్యక్ష పదవికి నామినేషన్లు


ఎన్నికల అధికారులకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న సూర్యచంద్ర

అల్లాపూర్ : తులసీనగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ల పర్వం ప్రారంభమైంది.సోమవారం జి.సూర్యచంద్ర తన మద్దతుదారులతో నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులు కే సురేందర్, ఎంజీవీ ప్రసాద్‌రావుకు అందజేశారు. సూర్యచంద్ర మాట్లాడుతూ.. తులసీనగర్ ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో సమస్యలపై పూర్తి అవగాహన ఉందన్నారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సబియా బేగం సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

కేపీహెచ్‌బీ కాలనీ : కూకట్‌పల్లి పీపుల్స్ వైద్యశాల వ్యవస్థాపకుడు డాక్టర్ ప్రతాప్ రెడ్డి అనారోగ్యంతో శనివారం తుదిశ్వాస విడిచారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ పగడాల బాబురావు, నాయకులు ఆదివారం ప్రతాప్‌రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



దుండిగల్ : షాపూర్‌నగర్ లోని తన నివాసం వద్ద సోమవారం రామగుండం శ్రీనివాస్‌కు రూ.44 వేలు, ఎండీ. ముజీబ్‌కు రూ.38,500 , శేఖర్ గౌడ్‌కు రూ.60 వేల చెక్కులను ప్రభుత్వం మంజూరు చేయగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాలు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య చిరస్మరణీయులు

మల్కాజిగిరి : కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య చిరస్మరణీయులని సీపీఎం నాయకులు అన్నారు. సోమవారం మౌలాలిలోని పార్టీ కార్యాలయంలో ఆయన వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యురాలు పి మంగ, రాజలక్ష్మి, అనూష, అనిత, షాహిద్ పాల్గొన్నారు.

ఘట్‌కేసర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఎం సీనియర్ జిల్లా నాయకుడు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్. సబిత అన్నారు. పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పుచ్చలపల్లి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, నాగమణి, సునీత, రేణుక, కవిత, నాగేష్, సంజన తదితరులు పాల్గొన్నారు.

రామంతాపూర్: పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు దక్షిణాది భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సీపీఎం వ్యవస్థాపక కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం ఉప్పల్ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఎం.వినోద సర్కిల్ కార్యదర్శి జె వెంకన్న, సీపీఎం నాయకులు వెంకటేశ్ ,ప్రభాకర్, సుగుణమ్మ శశి నవీన్, సాయి, భాను,పాల్గొన్నారు.

కిరణ్ కుమార్‌కు దళితరత్న అవార్డు

రామంతాపూర్ మే 19 : దళిత హక్కులు, ఆత్మగౌరవం కోసం కొనసాగిస్తున్న పోరాటానికి గుర్తింపుగా ఎన్నో యేండ్ల నుంచి దళితుల అభ్యున్నతికి పరితపిస్తూ మహనీయుల విగ్రహాలకు క్షీరాభిషేకాలు, అన్నదానాలు నిర్వహిస్తూ ప్రజా సేవలో పాల్గొంటున్న ఉప్పల్ డివిజన్‌కి చెందిన సుక్క కిరణ్ కుమార్‌కు దళిత రత్న అవార్డు దక్కింది. ఈ మేరకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా సోమవారం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు ,ఎస్సీ సెల్ చైర్మన్ రాజు , విజయ్,ఏపూరి సోమన్న ,సుదర్శన్ బాబు , రామచంద్ర,రవీందర్, జగన్, బాలకృష్ణ మహేష్ బాబు పాల్గొన్నారు.

సరస్వతి పుష్కరాల్లో మల్లారెడ్డి

సిటీబ్యూరో, మే19,(నమస్తే తెలంగాణ): దక్షిణ కాశీగా పిలువబడే కాళేశ్వరంలో నిర్వహిస్తున్న సరస్వతి పుష్కరాలకు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సోమవారం హాజరై త్రివేణి సంఘమంలో పుణ్యస్నానాలాచరించారు. అనంతరం కాళేశ్వరం శ్రీ ముక్తిశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అక్కడినుంచి బయలుదేరి వరంగల్ జిల్లా కేంద్రంలోని భద్రకాళి ఆలయం లో అమ్మవారిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయల పూజారులు ఎమ్మెల్యేను సనానించి జ్ఞాపికను అందజేశారు.

శ్రీ వేంకటేశ్వర స్వామి దివ్య లీలలు సంపుటి ఆవిష్కరణ

తెలుగుయూనివర్సిటీ : నేటి సమాజంలో ఆధ్యాత్మికతను పెంపొందించే ఉత్తమ గ్రంథం తిరుమల శ్రీ వేంకటేశ్వరుని దిశానిర్దేశ గ్రంథమని వక్తలు పేర్కొన్నారు. శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో నాంపల్లి లోగల తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో సోమవారం సాయంత్రం రచయిత పుల్లగూర్ల సాయి రెడ్డి (గోవింద దాసు) రచించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఏడు వందల దివ్య లీలలు రెండవ సంపుటి ఆవిష్కరించారు. తెలుగు యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య టి. గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో శ్రీ అహోబిల జీయర్ స్వామి గ్రంథాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ కేవీ రమణాచారి, రచయిత సాయిరెడ్డి పాల్గొన్నారు.

నీలోఫర్‌లో అందుబాటులోకి అమృత్ స్వస్థ్ భారత్ ఏఐ

పరికరాల పనితీరును పరిశీలిస్తున్న సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్

తెలుగు యూనివర్సిటీ, మే 19: నీలోఫర్ దవాఖానలో ఏఐ ఆధారిత నాన్ – ఇన్వేసివ్ బ్లడ్ టెస్టింగ్ టూల్‌గా గుర్తించబడిన అమృత్ స్వస్థ్ భారత్ అందుబాటులోకి వచ్చిందని సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. రోగులకు వేగవంతంగా ఆరోగ్య పరీక్ష ఫలితాలను అందించటానికి సుషే నా హెల్త్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో క్విక్ వైటల్స్ సంస్థ అందించిన విభాగాలను ఆయన సోమవారం ప్రారంభించారు. ఆయన మా ట్లాడుతూ.. ఒక సెల్ఫీతో 60 సెం కండ్లలోనే ఆరోగ్యం గురించిన వివరాలను అమృత్ స్వస్థ్ భారత్ అందిస్తుందని వివరించారు. దేశంలోనే మొట్టమొదటి ఏఐ ఆధారిత దయాగ్నస్టిక్ సాధనం నీలోఫర్‌లో అం దుబాటులోకి తీసుకువచ్చామని అన్నా రు. దీంతో ఒక నిమిషంలో ఫలితాలను అందిం చే నాన్ –ఇన్వేసివ్ రక్త పరీక్షగా ఆయ న వివరించారు. నేషనల్ మెడికల్ కమిషన్ సభ్యురాలు సుషేనా హెల్త్ ఫౌండేషన్ ప్రొఫెసర్ డాక్టర్ సంతోష్ కుమార్ కలేటి, ఉమెన్ పాలసీస్ అండ్ రీసెర్చ్ కరుణ గోపాల్, క్విక్ వైట ల్స్ వ్యవస్థాపకులు హరీశ్‌ష్ బిసం ఈడయాగ్నోసిస్ పరికరం ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ వినూత్న సాధనం వేగవంతమైన ఆరోగ్య అంచనాలను అందించడానికి ఫొటోప్లెథిస్మోగ్రఫీ (PPG) ద్వారా అధునాతన ఏఐ లోతైన అభ్యాస సాంకేతికతలను కలిగి ఉంటుందని వివరించారు. పిల్లలు, గర్భిణులకు చాలా ప్రయోజనకరంగా ఉం టుందని అన్నారు. మొబైల్ ఫేస్ స్కానింగ్ టెక్నాలజీ కీలకమైన ఆరోగ్య సమాచారాన్ని వేగవంతమైన రీతిలో అందిస్తుందని పేర్కొన్నారు. రక్తపోటు, హార్ట్ రేట్, హీమోగ్లోబిన్ ఏ1సి వంటివి తెలుసుకోవచ్చునని, ఈ పరీక్షలు 20 –60 సెకన్ల లోనే పూర్తవుతాయన్నారు. త్వరలోనే ఈ సేవలను మహారాష్ట్ర లో కూడా అందుబాటులోకి తీసుకురానున్నామని ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం www.quickvitals.ai ని సందర్శించవచ్చని వారు వెల్లడించారు.

మానసిక ఒత్తిడి తాళ లేక ఆత్మహత్య

శేరిలింగంపల్లి, : మానసిక ఒత్తిడి తళలేక ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రాయదుర్గం పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్ నగర్, కొకుంట్ల మండలం, అప్పంపల్లికి చెందిన విజయ్ చైతన్య(31) రాయదుర్గంలోని పోచమ్మ బస్తీలోని రెడ్డిసేనా మెన్స్ హాస్టల్లో ఉంటూ.. స్విగ్గీ డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి తల్లి లక్ష్మీకళకు ఫోన్‌చేసి కేసేపు మాట్లాడి ఫోన్ పెట్టేశాడు. అనంతరం హాస్టల్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హాస్టల్ నిర్వాహకుడు రంజిత్‌రెడ్డి పోలీసులకు సమాచారం అందించగా.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. తండ్రి వెంకట్రాములు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు. చైతన్య పదేండ్ల క్రితం పెండ్లి చేసుకున్నట్లు, ఓ కూతురు జన్మించినట్లు పోలీసులు తెలిపారు. భార్యతో మనస్పర్థల కారణంగా విడాకులు తీసుకుని ఏడాది నుంచి ఒంటరిగా ఉంటున్నాడు. అప్పటి నుంచి మానసిక ఒత్తిడికి గురైన చైతన్య ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. కొన్నేండ్లుగా భార్యతో అనుభవించిన బాధలను డైరీలో రాసుకున్నాడని, డైరీలోని కొన్ని పేజీలను గోడలకు అంటించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి ఒక ఏరియా ఆఫీస్ చందానగర్ వద్ద ఉన్న వారు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ వద్ద గల సర్వే నెం.75 పార్ట్, 77 పార్ట్ మరియు 78 పార్ట్‌లో 252 చ.గజాలు లేదా 210.67 చ.మీటర్లు విస్తీర్ణపు భూమి, నివాస ప్లాట్ నెం.7 యావత్తుకు సంబంధించి శ్రీ జిన్నారం మోహన్ రెడ్డికి అడ్వాన్స్ ఇచ్చుటకు ఫైల్ నెం. 70013000003881లో రుణం పరిశీలించుటకు ప్రతిపాదిస్తున్నారు. లింక్ డాక్యుమెంట్/లలో ఒకటి అనగా పి.సత్యనారాయణ రాజు పేరున శ్రీమతి ఎన్.పద్మజచే ఎగ్జిక్యూట్ చేయబడిన, డాక్యుమెంట్ నెం.20042/2005గా డిఆర్ఒ, రంగారెడ్డి సమక్షంలో నమోదైన, 15-12-2005 తేదీనాటి సేలడీడ్ పోయినది మరియు దొరకలేదని నా క్లయింట్లకు తెలియజేయడం జరిగినది. సదరు ఆస్తికి సంబంధించి ఏవిధమైన క్లెయిమ్‌లు లేదా నా క్లయింట్లచే అడ్వాన్స్ చేయబడే రుణం కొరకు ఏదేని అభ్యంతరం కలిగిన ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా వాటిని దిగువ సంతకదారుకు తెలియజేయవలెను. లేనిపో శ్రీ జిన్నారం మోహన్‌రెడ్డి పేరున రుణ దరఖాస్తును నా క్లయింట్లు పరిశీలిస్తారు. ఆ తరువాత తెలిపే ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు మరియు రద్దుచేసుకున్నట్లుగా భావించబడును.

సం/- బి. సాయిరాం కృష్ణ, అడ్వకేట్
ఆఫీస్: నెం.9, రెండవ అంతస్తు, శ్రీనాథ్ కాంప్లెక్స్, తాజ్‌మహాల్ హోటల్ ఎదురుగా, ఎస్‌డి రోడ్, సికింద్రాబాద్, నివాసం: ప్లాట్ నెం. 50, సౌజన్య కాలనీ, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ కంటోన్మెంట్,
సెల్: 9849330409, 9849434951